APTEL/ RNI /2025/65981

POLITICAL NEWS9 (PN9TV)

NVR tv ప్రతి మాట జనం కోసం

NAMA BORADCASTING PVT. LTD.

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Voice of A.P. & Telangana BHARAT TELUGU TV

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

సంపుటి : 4 సంచిక : 222 | ఆదివారం, 15-06-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## మూడు దేశాల్లో ప్రధాని మోదీ పర్యటన




**ఢిల్లీ, పొలిటికల్ పవర్ న్యూస్:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు(జూన్15) నుంచి నాలుగు రోజుల పాటు కెనడా, క్రొయేషియా, సైప్రస్ దేశాల్లో పర్యటించనున్నారు. కెనడాలో మూడు రోజులపాటు జరిగే జీ7 సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ పరిణామాల నేపథ్యంలో జీ7 సదస్సు ప్రాధాన్యం సంతరించుకుంది. కెనడా ప్రధాని పిలుపుతో జీ7 సదస్సుకు హాజరుకావాలని ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ వెళ్తున్నారు. జీ7 సదస్సులో భారత్, కెనడా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపై మోదీ చర్చించనున్నారు. ఇవాళ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. రెండు దశాబ్దాలకు పైగా సైప్రస్‌లో భారత ప్రధాని తొలిసారి పర్యటించనున్నారు. 16,17వ తేదీల్లో కెనడాలో జరిగే జీ7 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొనున్నారు. 18వ తేదీన క్రొయేషియా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ కానున్నారు. ఇరుద్దేశాల మధ్య దౌత్య, ఆర్థిక సంబంధాలపై ప్రధాని మోదీ మాట్లాడనున్నారు.

## స్ఫూర్తిదాయకంగా సుప్రీంకోర్టు తీర్పులు


### హైకోర్టు న్యాయమూర్తుల ప్రశంస



**హైదరాబాద్, జూన్ 14, పొలిటికల్ పవర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక చరిత్రాత్మక తీర్పులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు పేర్కొన్నారు. 75 ఏళ్ల చరిత్రలో సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయసూత్రాలు, కీలక తీర్పులు దేశంలోని న్యాయవ్యవస్థకు మార్గదర్శనం చేస్తున్నాయని తెలిపారు. మార్వాడీ శిక్షా సమితి (ఎంఎసఎస్) లా కాలేజీ ఆధ్వర్యంలో '75 ఏళ్ల సుప్రీంకోర్టు ప్రస్థానం'పై ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి సహకారంతో సెమినార్ జరిగింది. శనివారం బేగంపేట ప్లాజా హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి. మాధవీదేవి, జస్టిస్ నందా, జస్టిస్ రాధారాణి, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు ప్రసంగించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు. ప్రాథమిక హక్కుల సంరక్షణలో సుప్రీంకోర్టు పాత్రను జస్టిస్ రాధారాణి వివరించారు. మహిళల హక్కులకు భంగం కలగకుండా సర్వోన్నత న్యాయస్థానం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ మాధవీ దేవి ప్రసంగించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు కీలక తీర్పుల ప్రభావాన్ని ఇతర న్యాయమూర్తులు వివరించారు.

## ఆరుగురు పిల్లలున్న జాబితా పునఃపరిశీలన



### ఆ తర్వాత వారికీ తల్లికి వందనం పథకం అమలు

**అమరావతి, జూన్ 14, పొలిటికల్ పవర్ న్యూస్:** ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలున్న తల్లుల జాబితా పునఃపరిశీలన అనంతరం వారికి కూడా తల్లికి వందనం పథకం నగదు జమ అవుతుందని పాఠశాల విద్యా శాఖ శనివారం తెలిపింది. ఒక తల్లికి ఎంతమంది పిల్లలున్నా అందరికీ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. అర్హులు, అనర్హుల జాబితాలన్నీ గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లాయని, నగదు రానివారు సచివాలయాల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హత ఉన్నట్లు రుజువైతే నగదు విడుదల అవుతుందని వివరించింది.

## ఈబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయండి

- మంత్రిత్వ శాఖ, ఫైనాన్స్ కార్పొరేషన్ కూడా..
- సీఎంకు ఈబీసీ జాతీయ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి విజ్ఞప్తి




**హైదరాబాద్, జూన్ 14, పొలిటికల్ పవర్ న్యూస్:** తెలంగాణలో ఈబీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈబీసీ జాతీయ అధ్యక్షుడు, అగ్ర కుల నిరుపేదల సంఘాల జేఏసీ చైర్మన్ వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంను ఆయన నివాసంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈబీసీ కమిషన్ ఏర్పాటుతోపాటు ఈబీసీల అభివృద్ధికి మంత్రిత్వ శాఖ, ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ అగ్రవర్ణాలలోని నిరుపేదలకు వర్తింపజేయాలని కోరారు. త్వరలో ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారని రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.


## వార్డుల విభజన తో మొదలైన

# ఎన్నికల ప్రకంపనలు

- రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకం కానున్న అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు
- అధికార పార్టీ పై భారీ అంచనాలు
- ప్రతిపక్షాల ఎజెండా ఏంటి..?
- ఎన్నికల విశ్లేషణ పై పొలిటికల్ పవర్ న్యూస్ ప్రత్యేక కథనం



**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ బాషా జూన్ 14 :** అశ్వరావుపేట మున్సిపాలిటీగా రూపం దాల్చిన నాటి నుండి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. వార్డుల విభజన బహిరంగం అయిన నాటినుండి అందరి నోటా ఎన్నికల మాట. ఎన్నికల విధి విధానాలు,అభ్యర్థులు ఆశావాహుల యొక్క మనసులో మాటలను బహిరంగంగానే ప్రజల మధ్య చర్చించుకుంటున్నారు. వార్డుల విభజన తుది దశ కు రాగా ఓటర్ల జాబితా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంది.ఎన్నికల కసరత్తుపై అధికారికంగా అధికారి ఒకరు క్షేత్రస్థాయిలో తిరుగుతున్న విషయం విశ్వసనీయ సమాచారం.




**ముగ్గురు మంత్రులకు బాధ్యత తప్పదా..?**

ముగ్గురు మంత్రులు జిల్లాలో ఉండటంతో మున్సిపాలిటీ గెలుపు పై ఎక్కువ శాతం ప్రత్యర్థులకు అవకాశం కల్పించకూడదు ఒకవేళ ప్రత్యర్థి ముందంజలో ఉంటే మంత్రులకు శిరోభారమే కాబట్టి అధికారపార్టీకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్నికగా అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికను అభివర్ణించవచ్చు.

**అధికార పార్టీ పై భారీ అంచనాలు :**

అధికార పార్టీలో సమర్థత,సమన్వయ, శక్తివంతమైన నాయకత్వం ఉంది గ్రూపు రాజకీయాలు తెరలేపకపోతే (ఒకే తాటిపై నాయకులు కదిలితే) పోటీ చేసి గెలుపును పరిచయం చేసే వార్డు సభ్యులు(వార్డు కౌన్సిలర్లు) లేకపోలేరు. గతంలో వార్డుల ఎన్నికలను పరిగణలోకి తీసుకుంటే మున్సిపాలిటీలో కలిపిన ఒక గ్రామానికి చెందిన కీలక నేత, టౌన్ లో సెంటర్కు చేరువలో ఉన్న ఒక యువ నాయకుడు అత్యంత బలమైన అభ్యర్థులుగా చెప్పవచ్చు.ఇలాంటి సమర్థులు అధికంగా గెలుపును అంచులపై నిలబెట్టే ఎందరో అధికార పార్టీకి వ్యక్తిగత బలం. ప్రతిర్థులను ఢీకొట్టే అభ్యర్థులు, శక్తివంతమైన నడిపే నాయకత్వం, ఉత్తేజమంతమైన అనుచరబలం, ప్రజలలో వీరిపై సముఖత ఆదరణ అధికార పార్టీకి ప్రధాన అంశాలు.

**ప్రధాన ప్రతిపక్షం బలాలు**

ప్రధాన ప్రతిపక్షం లో ఎన్నికల అలజడులు ఏమీ మొదలైనట్లు కనబడటం లేదు. మున్సిపల్ ఎన్నికలలో మండల అధ్యక్ష భర్తీతో మొదలై దీటైన అభ్యర్థులను దింపే పనులు దృష్టి సారించక తప్పదు. ప్రస్తుతానికి ఉన్న వారు మరియు ఆశావాహులు కొంతమేర గట్టిగానే శ్రమించవలసిన అవసరం ఎంతైనా కనపడుతుంది.

**వామపక్షాల మార్క్**

వామపక్షాలు ఇప్పటికే పరోక్షంగా పోటీకి సిద్ధమనే సంకేతాలు ఇస్తూనే ఉంది పోటీలో దిగితే తమ సత్తా, అధికార,ప్రతిపక్షాలపై కొంతమేర ఓట్లు చీల్చే అవకాశం పరీక్షించుకోగలవా.

**కూటమి ప్రభావం చూపగలదా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెలుపును చవిచూసిన కూటమి అదే జోష్లో అశ్వరావుపేట మున్సిపాలిటి లో కూటమి గా దిగుతారని బహిరంగంగానే ప్రజలు చర్చించుకునే అంశం. పైగా కూటమి పార్టీ సభ్యుల ఆకాంక్ష. కూటమి నేతలు పోటీ చేసే అభ్యర్థులను ఎంచుకోవాల్సిన అవసరం లేకపోలేదు.మున్సిపల్ ఎన్నికల బరిలో దిగితే ఆంధ్రప్రదేశ్ ఫార్ములా అశ్వరావుపేట మున్సిపాలిటీలో పనిచేస్తుందా వేచి చూడాలి.






# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

### - ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 14:**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు, బేకరీలు టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు ఈరోజు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 8500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ ఎం డబ్ల్యు 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ బాలే అశోక్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్ జవాన్లు పాల్గొన్నారు.



# వార్తా విలేఖరి నాగేశ్వర వరప్రసాద్ కు న్యాయం జరగాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
కోరుట్ల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బాధితుడు మాజీ అధ్యక్షులు వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్ కు న్యాయం జరగాలని, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావుని కలిసి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బాధితునికి న్యాయం చేకూర్చాలని కోరారు, వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగరావు అధికారులతో మాట్లాడి బాధితునికి తప్పకుండా సత్వర న్యాయం చేకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల సంక్షేమమే మా లక్ష్యం.. కమిటీ సభ్యులు

**పొలిటికల్ పవర్ న్యూస్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ మహేందర్ యాదవ్ :**
- మల్కాజ్గిరి నియోజకవర్గంలోని 140 డివిజన్లో గల ఆర్కే నగర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలకు ఆదర్శవంతంగా నిలబడుతుంది.. కాలనీలో ఉన్న సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ ఇబ్బందులు లేకుండా చేయడమే కాకుండా.. రోడ్డుపై వాహనదారులు అతివేగంగా ప్రయాణించడం ద్వారా సంభవించే ప్రమాదాల నుండి కాలనీవాసులను రక్షించే విధంగా రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లను దాదాపుగా మూడు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నామని తద్వారా వాహనదారులు జాగ్రత్తగా నడపడంతో కాలనీలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు...
ఈ కార్యక్రమాన్ని కాలనీ కమిటీ సభ్యులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.. కాలనీవాసులందరూ ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్లపై హర్షం వ్యక్తం చేశారు..



# లోక్ అదాలత్ ద్వారా అనేక రకాల సమస్యలకు పరిష్కారం లభించును ఎస్ఐ అశోక్



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లోక్ అదాలత్ ద్వారా అనేక రకాల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎస్ఐ అశోక్ సూచించారు. శనివారం కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన యకీన్పూర్ లో ప్రజలకు లోక్ అదాల ద్వారా ఎలాంటి సమస్యలు పరిష్కరించుకోవచ్చు తొందరపాటు నిర్ణయాల వలన చిన్న చిన్న గొడవలు, అన్నదమ్ముల మధ్య భూమి పంచాయతీలవి, కుల సంఘాల చిన్న చిన్న గొడవలు, కోర్టుల చుట్టూ తిరగకుండా తొందరపాటు నిర్ణయాలతో తీసుకున్న సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా అనేక రకాలైన కేసులు, గొడవలు లాంటి అనేక రకాలైన సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అశోక్ కానిస్టేబుల్ రాజేశ్వర్ విజయ్ ఉన్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో నిరుపయోగంగా మారిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు

### నష్టపోతున్న సిర్పూర్ నియోజకవర్గం రైతులు

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,15:**
భారత రాష్ట్ర సమితి సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్ చింతలమనేపల్లి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించారు. నిరుపయోగంగా ఉన్న ఈ పథకాలను మరమ్మతు చేయాలని, రైతు బంధు సహాయాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు సరైన నిర్వహణ లేకపోవడంతో రైతులకు నష్టాలు మిగుల్చుతున్నాయి అని తెలిపారు.జిల్లాలో ప్రాణహిత, పెంగంగా నదులపై నిర్మించిన 10 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు నిర్వహణ లోపంతో పనిచేయకుండా ఉన్నాయి. సిర్పూర్, చింతలమనేపల్లి, కౌటల, కెరమెరి మండలాల్లోని ఈ పథకాలు గత ప్రభుత్వాలు రూ.వందల కోట్లు వెచ్చించి నిర్మించినవి. కానీ, మోటార్లు చెడిపోవడం, పైప్‌లైన్లు దెబ్బతినడం, కాలువల నిర్మాణం పూర్తికాకపోవడం వంటి కారణాలతో ఇవి నిరుపయోగంగా మారాయి. దీంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సిర్పూర్ మండలం, అందేల్లి 2010లో పెంగంగా నదిపై నిర్మించిన పథకం 1100 ఎకరాలకు నీరందించాల్సి ఉండగా, మోటార్లు చెడిపోవడంతో నిరుపయోగంగా ఉంది. కేరమేరి 1998లో రూ.3 కోట్లతో నిర్మించిన పథకం ఒక్క ఎకరానికి కూడా నీరందించలేదు. చింతలమనేపల్లి మండలం, రణవెల్లి 2008లో రూ.28 కోట్లతో ప్రారంభించిన పథకం 4500 ఎకరాలకు నీరందించాల్సి ఉండగా, నిర్మాణం పూర్తి కాలేదు. చింతలమనేపల్లి,కోర్సిని 13 ఏండ్ల క్రితం రూ.48 కోట్లతో చేపట్టిన పథకం 8000 ఎకరాలకు నీరందించాల్సి ఉండగా, ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉంది.
కాగజ్‌నగర్ మండలం, అందెవెల్లి 1989లో రూ.28 లక్షలతో నిర్మించిన పథకం కాలువల లేమితో 300 ఎకరాలకు నీరందించలేకపోతోంది. కౌటల మండలం, తుమ్మిడిహెట్టి 2006లో రూ.3 కోట్లతో నిర్మించిన పథకం 1000 ఎకరాలకు నీరందించాల్సి ఉండగా, మోటార్లు కాలిపోవడంతో నిష్ప్రయోజనంగా ఉంది. ప్రాణహిత నది పక్కనే ప్రవహిస్తున్నా, మా పొలాలకు నీరు రావడం లేదు. వానాకాలం తప్ప రెండో పంట సాగు అసాధ్యం. ప్రగం రిపేర్లు చేసి నీటిని అందించాలి," రైతులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి ఈ పథకాల మరమ్మతులకు నిధులు కేటాయించాలని లేనిపక్షంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ప్రాణహిత, పెంగంగా నదుల్లో ఏడాది పొడవునా నీరు ఉండటంతో ఈ పథకాలు సరిగ్గా అమలైతే జిల్లా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోమాసే లహంచు,మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా వాసికి గద్దర్ అవార్డు

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి అన్న సినిమా నిర్మాత గా ప్రతిష్టాత్మకమైన గద్దర్ అవార్డును శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. వనపర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు సంబంధించిన విద్య బోధనపై మద్దాలి వెంకటేశ్వరరావు సామాజిక బాధ్యతతో చదువుకోవాలి పేరుతో సినిమాను నిర్మించారు. ఈ సినిమా ఆర్థికంగా విజయం సాధించదని తెలిసినప్పటికీ సామాజిక దృక్పథంతో వెంకటేశ్వరరావు ఈ సినిమా ను నిర్మించారని పలువురు వివరించారు. సినీ నిర్మాతగా ఈ అవార్డు వెంకటేశ్వరరావుకు దక్కటం పట్ల జిల్లా వాసులు ఆనంద వ్యక్తం చేశారు.



# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు బెస్ట్ అవార్డు

### - గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రదానం

**పొలిటికల్ పవర్ న న్యూస్ దేవరకద్ర మక్తల్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి బి రవీంద్ర :**
మహబూబ్ నగర్ లోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు బెస్ట్ అవార్డు లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజభవన్ సంస్కృతి హాల్ లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 2024 -25 సంవత్సరానికి సంబంధించి అత్యధిక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 7589 రక్త యూనిట్లను సేకరించిన మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం లభించింది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ బ్లడ్ బ్యాంక్ అవార్డును రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ నటరాజ్, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్, రక్త దాత శ్రీకాంత్ యాదవ్ లు అందుకున్నారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ , సన్నిధి ఆశ్రమం, అక్షర పాఠశాల, శాంతివన్ ( మానసిక వికలాంగుల) పేదలకు విశేష సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ ను పాలక కమిటీ సభ్యులను గవర్నర్ ప్రశంసించారు. కాగా 160 సార్లకు పైగా రక్త దానం చేసి రాష్ట్ర పతి అవార్డు అందుకున్న లయన్ నటరాజ్ ను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నర్ యం .దాన కిషోర్, జాయింట్ సెక్రటరీ టు గవర్నర్ భవానీ శంకర్ , రెడ్ క్రాస్ సెక్రెటరీ జనరల్ ప్రొఫెసర్ ఎ .శ్రీరాములు , కోశాధికారి ఓ.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### – సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.జూన్,15:**
కాగజ్ నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్స్లో ఈ రోజు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వారి జిల్లా మహాసభలు జరిగాయి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసెంబ్లీలో తాను జర్నలిస్టుల ఇండ్లు, బస్ పాసులు, హెల్త్ కార్డుల విషయం లేవనెత్తానని తెలిపారు. జర్నలిస్టుల రైల్వే పాసుల విషయంలో రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు మొన్న అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి సంఘీభావంగా ఒక నిమిషం మౌనం పాటించారు.ఈ జిల్లా మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య,రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశేఖర్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు తాళ్ళపల్లి సురేందర్ రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నీలి సతీష్,జిల్లా అధ్యక్షులు జి.మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజశేఖర్, ఫెడరేషన్ సభ్యులైన జర్నలిస్టులు పాల్గొన్నారు.



# డబ్ల్యూ జే ఐ మేడిపల్లి మండల కమిటీకి ఉత్తమ అవార్డు





**మేడిపల్లి: 14 జూన్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ :**
వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జెఐ) మేడిపల్లి మండల కమిటీని ఉత్తమ అవార్డు వరించింది. డబ్ల్యు జే ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు జాతీయ అవార్డుల పురస్కారాలను అందజేస్తుంది. ఈ నేపథ్యంలోనే మేడిపల్లి డబ్ల్యుజేఐ కమిటీ ఉత్తమ కమిటీ అవార్డుకు ఎంపికైంది. తెలంగాణలో మొట్ట మొదటి మండల కమిటీ మేడిపల్లి లోనే ఏర్పాటు కావడంతో పాటు, కమిటీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తూ సభ్యులందరూ ఐకమత్యంతో కార్యకలాపాల్లో పాల్గొంటున్న నేపథ్యంలో డబ్ల్యూ జె ఐ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ సెమినార్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు సంజయ్ తో పాటు రాష్ట్ర కమిటీ ప్రతినిధులు మేడిపల్లి మండల కమిటీ ప్రతినిధులకు అవార్డును ప్రధానం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లలో చేతివాటం

- చోటా (చోరా) నాయకులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి, బీదవారికి మొండిచేయేయి చూయిస్తారా,
- ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించిన అఖిలపక్ష ఐక్యవేదిక





**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** గత మూడు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వ్యవహారన్ని పరిశీలించిన ఐక్యవేదిక. శనివారం మున్సిపాలిటీ దగ్గరికి వెళ్లి అక్కడ వార్డ్ వైస్ గా ఉన్న లిస్టులను పరిశీలించి చూడగా లబ్ధిదారుల కంటే ఎక్కువగా కొందరి మాజీ ప్రజా ప్రతినిధులు, రాబోవు ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులమని చెప్పుకుంటున్న వారూ వారి కుటుంబాల పేరు మీద వచ్చినట్టుగా తేలింది. కొందరి నాయకుల భార్యలకు, వారి తల్లి పేరు మీద, కొందరి కుమార్తెల పేరుమీద వచ్చినట్లుగా గుర్తించిన ఐక్యవేదిక నిరుపేదలకు ఇవ్వకుండా తెల్ల బట్టలు వేసుకుని వనపర్తిని ఏలుతున్న కొందరు ప్రజా ప్రతినిధుల కుటుంబాలకు ఇల్లు కేటాయించడం ప్రతి ఒక్కరూ ఖండించదగ్గ విషయమే. ఒక మాజీ చైర్మెన్ వార్డులో కోటీశ్వరునికి ఇల్లు వచ్చిన విషయం చూస్తే అందరూ ముక్కున వేలు వేసుకుంటారు. ఎమ్మెల్యే పైరవీ దారులకు పైసలు ఇవ్వద్దని చెప్తున్నారని, స్వాగతిస్తున్నాం కానీ, ఇక్కడ పైరవిదారులే ఇల్లు రాసుకున్నారని తెలుస్తుందన్నారు. అలాగే పలు వార్డుల్లో ఇంకా గుడిసెలో ఉన్న ఇల్లు లేని, లబ్ధి పొందని పేదవారు, కార్మిక కర్షకులు చాలామంది ఉన్నారని, వారికి ఈ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, కనుక కలెక్టర్ వెంటనే స్పందించి వారిని గుర్తించి వెంటనే వారిని ఆ లిస్టు నుండి తొలగించ వలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అవినీతికి ఆజ్యం పోసింది ఎవరో తెలుసుకొని వారిని కూడా శిక్షించాలని కోరుతున్నాం లేనియెడల త్వరలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడానికి అన్ని పార్టీలను సమయత్తం చేస్తామని ఐక్యవేదిక హెచ్చరిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎంపిక లో ఉన్న వారికి ఓటు వేయాలా లేదా ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, కురుమూర్తి, రాఘవేందర్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలు ప్రాణ దాతలు

పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :** రక్తదాతలు మనిషి ప్రాణాలు కాపాడే గొప్ప దాతలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆయన పట్టణంలోని పలువురు రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ దేహంలో రక్తానిది ప్రధానమైన పాత్రని, రక్తలోపం వల్ల మనిషికి అనారోగ్యం ఏర్పడుతుందని ప్రమాదాల వల్ల రక్తం కోల్పోయిన వారి ప్రాణాలు నిలబడాలంటే అదే గ్రూప్ కు సంబంధించిన రక్తం ఎక్కించాల్సి ఉంటుంది కాబట్టి రక్త దాతల వల్లనే ఇది సాధ్యం అవుతుందని వివరించారు. ప్రాణదాతలైన వీరి రుణం తీర్చుకోలేనిదని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. దాదాపు పదుల సంఖ్యలో రక్తదానం చేసిన పోచా రవీందర్ రెడ్డి, పోతుల రాము, మురళి, ప్రవీణ్ తదితరుల కళావేదిక పక్షాన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్ గణేశ్ కుమార్ దేశి రాములు బైరోజు చంద్ర శేఖర్ రవి అరవింద్ చిన్న తదితరులు పాల్గొన్నారు.





# అల్వాల్ గ్రామంలో సబ్సిడీ పైపుల పంపిణీ

- ఎమ్మెల్యే సహకారంతో 22 మంది రైతులకు లబ్ధి
- ఎమ్మెల్యే మేఘ రెడ్డికి రైతుల కృతజ్ఞతలు

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని అల్వాల్ గ్రామంలో శనివారం రోజు వ్యవసాయ పైపుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వనపర్తి ఎమ్మెల్యే శ్రీ మేఘ రెడ్డి సహకారంతో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు జి. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రైతులకు సబ్సిడీ ధర రూ. 7,485/- కింద 25 సుధాకర్ పైపులు మరియు 5 నల్లాలు అందజేయడం జరిగింది. ఇది రైతుల కోసం తీసుకొచ్చిన ఒక విశేష సంక్షేమ కార్యక్రమంగా నిలిచింది. గ్రామ రైతులు ఎంతో ఉత్సాహంగా స్పందించి ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ పథకం ద్వారా మొత్తం 22 మంది రైతులు లబ్ధి పొందారు. వారి పేర్లు ఈ విధంగా ఉన్నాయి: హెచ్. బాలయ్య, ఎల్. లక్ష్మికాంత్ రెడ్డి, యం. కురుమూర్తి, లోకన్న, రాములు (సోమన్న), జి. శేఖర్ రెడ్డి, గౌనికడి కృష్ణమ్మ, టంకరి దశరథ, ఎల్. భాస్కర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, యశోద, చిన్న వెంకటన్న, కే. నాగేశ్వర్ రెడ్డి, స్వప్న, ఎన్. లక్ష్మి, ఎన్. కురుమూర్తి, భీమన్న, శివ కుమార్ రెడ్డి, నిర్మల, తిరుపతయ్య, రిత్విక్ సేన రెడ్డి, కె. వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ...

"గత ప్రభుత్వం చేయలేని పనిని ఈ ప్రభుత్వం చేస్తోంది. మేఘ రెడ్డి నాయకత్వంలో మాకు ఎప్పటికప్పుడు మద్దతు అందుతోంది," అని హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే మేఘ రెడ్డి నిరంతర కృషిని ప్రశంసిస్తూ, తమ తరఫున గాఢ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. వేణుగోపాల్ రెడ్డి, బొందల కురుమూర్తి యాదవ్, జి.చంద్ర రెడ్డి,యం.చంద్ర రెడ్డి, చిన్న గౌని చంద్ర శేఖర్ రెడ్డి ,గోవర్ధన్, నందిపేట రాములు యాదవ్, కె.బలరెడ్డి ,జి. బాలకృష్ణ, నక్క సురేష్, లక్ష్మికాంత్ రెడ్డి తదితర



గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...

"రైతులకు కానీ, గ్రామస్థులకు కానీ ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు, సబ్సిడీలు అర్హులకు నేరుగా అందేలా నేను కృషి చేస్తానని గ్రామంలో ఇంకా ఎవరికైనా సబ్సిడీ పైపులు అవసరమైతే వెంటనే నన్ను సంప్రదించండి," అని కోరారు.

# ఎన్ జగన్నాధపురం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.

## జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి.

**అశ్వారావుపేట పొలిటికల్ న్యూస్ (ఆర్సి కారం వెంకటేష్ ) జూన్ 15:** ఈరోజు ఎన్ జగన్నాధపురం గ్రామంలో అంతటి ఐలయ్య అధ్యక్షతన గ్రామ శాఖ సిపిఐ పార్టీ మహాసభ జరిగినది. ఈ సభలో శాఖ కమిటీ సభ్యులుగా 15 మందిని ఎన్నుకోవటం జరిగినది జగన్నాధపురం శాఖ కార్యదర్శిగా తాండ్ర సమ్మయ.సహాయ కార్యదర్శిగా చీరాల కృష్ణను ఎన్నుకోవడం జరిగింది ఈ సభని ఉద్దేశించి మండల కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ జగన్నాధపురం గ్రామపంచాయతీ చుట్టూ 30 గిరిజన గ్రామాలు ఉన్నాయి వీరికి అత్యవసర వైద్యం అందాలంటే ములకలపల్లి లేదా పాలవంచకు వెళ్లవలసి వస్తుంది అత్యవసరమైతే ఆర్ఎంపీలను సంప్రదించ వలసి వస్తుంది ప్రభుత్వం వెంటనే జగన్నాధపురం గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి ఇక్కడ పదవ తరగతి పాసైన పిల్లలకు ఇంటర్మీడియట్ చదవాలంటే ములకలపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి వస్తున్నది ఈ గ్రామంలో జూనియర్ కాలేజీ నిర్మించాలని వార్త కమ్యూనిస్టు పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని. రేషన్ కార్డ్ లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని. అమలి పనిచేస్తున్న కార్మికులకు 50 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని పోడు భూములకు పట్టా రాణి వారికి పట్టాలు ఇవ్వాలని గిరిజనులు చేసుకుంటున్నా పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్స్ సభ్యులు ఎస్కే జబ్బర్ చావ అప్పారావు చీరాల కృష్ణ కందుకూరి అప్పారావు మద్దెల పద్మ ఇర్ల వెంకటరమణ ముత్తిని వెంకన్న ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.










# ఆరు మాసాలకే మూలనపడ్డ కాంగ్రెస్ హామీలు

- పేరుకే 500 లకు సబ్సిడీ సిలిండర్.. ఖాతాదారులకు జమ కాని సబ్సిడీ..!
- ఉచిత ఆర్టీసీ మహిళలు చెయ్యతీతే ఆగుతలేదు..!!
- రేషన్ బియ్యం పంపిణీ కేంద్రం ప్రభుత్వం చేస్తుంటే వట్టి మాటలు వల్కపోస్తున్న కాంగ్రెస్..!!
- బిజెపి నాయకులు కిషన్ నాయక్

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో 2023 వ సంవత్సరంలో ఎన్నికల ముందు 6 గ్యారంటీలను చెప్పి ఇచ్చిన ఆరు నెలలకే మూలన పడవేస్తున్న వైనం తెలంగాణలో కనిపిస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు కిషన్ నాయక్ ఒక ప్రకటనలో స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నుండి తొమ్మిది నెలల తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరుస్తామంటూ ఒక్కొక్క పథకాన్ని ప్రారంభిస్తూ కాలం వెలదీస్తూ ముందు ఇచ్చిన పథకాలను మూలన పడవేస్తూ, ఆరు మాసాలకే ఇచ్చిన పథకాలకు పాతర వేస్తూ కొత్త తెర లేపుతున్నారని వారన్నారు.

**పేరుకే 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్లు..**

**ఖాతాదారులకు జామకాని సబ్సిడీ..!!**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో ఒకటి 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని గత రెండు నెలల నుండి గ్యాస్ సిలిండర్ కొన్న ఖాతాదారులకు వారి ఖాతాలలో సబ్సిడీ జమ కావడం లేదని మహిళలు మండిపడుతున్న వైనం తెలంగాణ రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తుందని వారు హెచ్చరించారు. మహిళలు నాయకులకు ఒక చెవిలో సిలిండర్ సబ్సిడీ ఖాతాలలో జమ కావడం లేదని నిలదీస్తుంటే ఏమి విననట్టుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని నాయకులు వాకబు అడుగుతున్నారు. మారుమూల సబ్సిడీ సిలిండర్ కావాలంటే ఇందిరమ్మ ఇల్లు వదులుకోవాల్సిందే అని హుకుం జారి చేస్తు నేతలు తప్పించుకు వెళుతున్న వైనం పలుచోట్ల కనిపిస్తుంది అని వారన్నారు.



**ఉచిత ఆర్టీసీ మహిళలు చెయ్యి ఎత్తితే ఆగుతలేదు...!!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో మరొక గ్యారెంటీ మహిళలు పోరుగురుకు వెళ్లాలని రహదారులపై గంటల తరబడి నిరీక్షించి 40 నిమిషాలకో, గంటకో వచ్చిన ఆర్టీసీ బస్సును ఆపమని చెయ్యి ఎత్తితే బస్సును ఆపకుండా వెళు న్నారని కాంగ్రెస్ నేతలకు (నాయకులకు) చెబితే విని విననట్టుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలు అమలు చేస్తుంది. ముందుగా స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపాంచాలని మొఖం చాటస్తున్న దుస్థితి రాష్ట్రము లో ప్రజలకు బగ్గానే కన్పిస్తుంది అని వారు తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగులకు యువతకు ఆసరాగా ఉండేందుకు సబ్సిడీ లోన్లు అందజేస్తామని రాజీవ్ యువ వికాస కమిటీకె తెలియకుండా ఒక లక్ష రూపాయలు అందజేస్తూ ఓ నలుగురు సరి చేసుకోవాలని ఇప్పించడం హాస్యస్పదంగా మారిందని, ఏమి చెప్పలేని దీనస్థితిలో యువత మండిపడుతుందని వారు మండిపడ్డారు.

**రేషన్ బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే వట్టి మాటలు వల్కపోస్తున్న కాంగ్రెస్...!!**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలు ఇబ్బందులకు గురికాకూడదని ఉచితంగా సమయాన్ని పంపిణీ చేస్తుంటే వట్టి మాటలు వల్కపోస్తూ, సన్న బియ్యం మేము అందజేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ఎగిరి గంతులు వేస్తున్న ప్రభుత్వాన్ని ఇక్కడే చూస్తున్నామని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని, ఇలాంటి దుస్థితి ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన చేయకూడదని వారు అన్నారు. నాయకులతో మెప్పు పొందేందుకే ఇలాంటి తప్పుడు వాగ్దానాలతో కాలం వెలదీస్తున్నారని వారు సూచించారు.

# వనపర్తి జిల్లా డిసిసిలో గిరిజన బిడ్డకు అవకాశం ఇవ్వాలి

## బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్




**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లాల్లో జరుగుతున్న డిసిసి అధ్యక్షా పదవిలో గిరిజన బిడ్డకు అవకాశం ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం పనిచేసినటువంటి గిరిజన నాయకులను వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలి ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా కూడా కాంగ్రెస్ పార్టీ బ్రతుకు కోసం ఎన్నో అవమానాలు పడ్డ గిరిజన నాయకుడు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ కు డిసిసి లో ప్రధానోత్తం ఇవ్వాలని వనపర్తి జిల్లా శాసనసభ్యులను కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ఎక్కడ చూసినా కూడా గిరిజన బిడ్డలకు ప్రతినిత్యం లేదు వనపర్తి జిల్లా మార్కెట్ చైర్మన్ గా అదేవిధంగా వైస్ చైర్మన్ గా మున్సిపల్ చైర్మన్ గా వివిధ వర్గాలను నియమించిన వనపర్తి జిల్లాలో లంబాడ బిడ్డల లను ఎప్పుడు కూడా జిల్లా స్థాయిలో అవకాశం ఇవ్వలేదు. ప్రజా ప్రభుత్వము ప్రజారాజ్యంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పేద బిడ్డలను పార్టీ కోసం కష్టపడ్డా నాయకులకు పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ఎవరైతే కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం కష్టపడినటువంటి నాయకులను కచ్చితంగా జిల్లా స్థాయిలో తీసుకోవాలని ఇక్కడ ఉన్న వనపర్తి శాసనసభ్యులు మేఘ రెడ్డి కూడా గిరిజన బిడ్డను గుర్తించి మాజీ ఎంపీటీసీ కాంటెస్టేడు జడ్పిటిసి మాజీ ఎంపీపీ అయినా బంజారా బిడ్డ శంకర్ నాయక్ ను డిసిసి లో అవకాశం ఇవ్వాలని కోరిన శివనాయక్ లేని పక్షంలో ఢిల్లీ గడ్డపై బంజారా బిడ్డలు ఆత్మ గౌరవాన్ని బంజారా బిడ్డల గొంతుకను వినిపిస్తామని శివ నాయక్ కోరడం జరిగింది.

# ఆదివాసీల మధ్య గొడవలు రేపుతున్న ఇసుక ర్యాంపులు

- గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,14:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మండల కేంద్రంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో ముఖ్యంగా కొయ్యూరు పంచాయతీ పరిధిలో గల ఇసుక ర్యాంపులలో రేజింగ్ కాంట్రాక్టర్ల అనాలోచిత ఆలోచనతో ఆదివాసి గ్రామాలలో ఆదివాసిలు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవలు పెట్టుకునే పరిస్థితి దాపరిచిందని వీటన్నిటికీ మూల కారణం బడా ఇసుక కాంట్రాక్టర్లు మరియు మితి మీరిన రాజకీయ జోక్యంతో ఆదివాసులు చిన్న భిన్నం అవుతున్నారని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంత గోదావరి పరివాహక ప్రాంతాలైన బూర్గంపాడు నుండి ఏటూరు నగరం వరకు భద్రాచలం నుండి పేరూరు వరకు ఉన్నటువంటి ఇసుక ర్యాంపులలో బినామీ కాంట్రాక్టర్లతో ఆదివాసుల సహజ ఇసుక వనరులను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పట్టాలు కడితే ఆదివాసీలు కోటీశ్వరులు అవుతున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని గడిచిన పది సంవత్సరాలు కాలంలో ఇసుక ర్యాంపులు నడిపాయి అందులో ఎంతమంది కోటీశ్వరులు అయ్యారు వారి యొక్క బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటి స్థితిగతులను పరిశీలించాలని సూచించారు.రోజువారి అవసరాల కోసం పనిచేసిన వచ్చే డబ్బులను చూసి కోటీశ్వరులు అయ్యారని చెప్పడంలో నిజం లేదని సూటిగా ప్రశ్నించారు.ప్రశాంతంగా ఉన్నటువంటి ఆదివాసి గ్రామాలలో



ఇసుక ర్యాంపుల పేరుతో బంధుత్వాలను చూడకుండా గొడవలు జరుగుతున్నాయని దీనంతటి కారణం కొంతమంది స్వార్థపరుల ఆలోచనతో ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్,సోడి సురేష్,ఎలగల చంద్రరావు, ముత్తవరపు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో ఆలయ నిర్మాణం

### త్వరలో నిర్మించబోయే కాశీ విశ్వనాథేశ్వర ఆలయానికి కమిటీ సభ్యులను కోరడమైనది




**14 జూన్ 2025. ఎన్ వి ఆర్ న్యూస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్స్ ఇంచార్జ్ ఆలస్యం విరన్:** శ్రీ కాశీ విశ్వనాథేశ్వర చారిటబుల్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్ 3/2025. ద్వారా వారంలో నాలుగు రోజులు వృద్ధులకు వికలాంగులకు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం, అదే విధంగా మూడు రోజులు వానరులకు పండ్లు ఫలాలు ఇవ్వడం జరుగుతుంది. ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం సనాతన ధర్మ పరిరక్షణ, ప్రవచనాలు, అన్నదానం, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ, నిరుపేద విద్యార్థులకు విద్య, యోగా, ధ్యానం, నిరుపేదలకు దాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాలు, నిరు పేదలకు ఉచిత వివాహాలు, నిరు పేదలకు క్లాత్ డొనేషన్ నిర్వహించబడును. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి మీ ఇంట్లో పుట్టినరోజు, పెళ్లి రోజు, ఏదైనా విశేష కార్యక్రమాలు, సందర్భంగా వారి పేరు మీద అన్నదానం క్లాత్ డొనేషన్ నిర్వహించబడును. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని పెద్దలు అంటారు. అందుకోసమే కాశీ విశ్వనాధేశ్వర ఆలయం నిర్మించడానికి ట్రస్ట్ వారి ఉద్దేశం. అదేవిధంగా ముఖ్యంగా గ్రామంలో శివాలయం, రామాలయం అనేవి ఉండడం వలన గ్రామానికి ఎటువంటి ఆటంకం ఉండకుండా గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని ఉద్దేశంతో శ్రీ కాశీ విశ్వనాధేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో శివాలయం నిర్మించడానికి ట్రస్ట్ వారు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీ కాశీ విశ్వనాథేశ్వర చారిటబుల్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నంబర్ 3/2025 ట్రస్టులో కమిటీ సభ్యులుగా ఉండాలి అనుకునేవారు సంప్రదించండి. శివాలయం ఎక్కడ అనేది వివరాల కోసం ట్రస్ట్ చైర్మన్ ఆలస్యం విరన్ మొబైల్ నెంబర్ . 8465809369...%౯....... .9014879843.

# మనువాదుల కుట్రల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కుల వివక్ష వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కెవిపిఎస్ సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు ప్రారంభం







**(పొలిటికల్ పవవర) సంగారెడ్డి,జూన్ 14:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనువాదులు కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు.. ఈ రోజు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ప్రారంభమైనాయి.. ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా హాజరైన అతిమేల మానిక్ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ చేశారు..

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు... విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారు..

కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడిన గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి నుంచి వెంటనే సస్పెండ్ చేసి తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాని హెచ్చరించారు. జిల్లాలో దళితులపై వివక్ష అవమానాలు దాడులు జరుగుతున్న పోలీసులు, అధికార యంత్రాంగం బాధితుల పక్షాన ఉండకుండా, నిందితుల పక్షాన ఉంటున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలతో హెచ్చరించారు..

ఈ శిక్షణ తరగతులకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు.. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ న్యాయవాది సుభాష్ కొటారి నర్సింలు జిల్లా సహాయ కార్యదర్శులు గణపతి రాజు దాసు జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్ జయరాం గంగారం సుధాకర్, నాయకులు దత్తు శ్రీనివాస్ శ్రీకాంత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యకిన్ పూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహా ఆరే జాతర మహోత్సవం

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
కోరుట్ల పట్టణంలోని ఆరవ వార్డు యకీన్పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించే తలపెట్టిన ముదిరాజ్ మహా బోనాల జాతర మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మహా ఆరే ఉత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ మహా బోనాల జాతర మహోత్సవం సందర్భంగా ఒకరోజు నిర్వహించి ఆరే మహోత్సవం ముదిరాజ్ సంఘం సభ్యుల నేతృత్వంలో డప్పు చప్పుల మధ్య బైండ్ల వారి విన్యాసాలతో ఇంటింటికి తిరిగి అమ్మవారికి ఆరే సమర్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించే తలపెట్టిన పెద్దమ్మ బోనాల జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆలయ సమీపంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ముదిరాజ్ మండల సంఘం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నాంచారి హరీష్ జాగిలం గోపి, జాగిలం భాస్కర్,




పొన్నం రమేష్ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి ముదిరాజ్ సంఘం నాయకులు చొప్పరి రవి జైలం లక్ష్మీనరసయ్య పొన్నం శ్రీనివాస్, గోపాల్, నరేష్, చొప్పరి మహేందర్, చొప్పరి శంకర్, పూజారి దొంతుల సత్తయ్య, జాగిలం కరుణాకర్ వేణు రమేష్ సిరిసిల్ల అజయ్, మోక్షిత్, తుపాకుల వెంకటేష్, చొప్పరి రాకేష్, జాగిలం శేఖర్, జాగిలం నారాయణ, తాళ్లపల్లి నవీన్ తదితరులున్నారు.

# సీతారాముల తలంబ్రాలు జిల్లా ఎస్పీ రావులగిరిదరు కు అందజేసిన పూరి సురేష్ శెట్టి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
శ్రీరామ కోటి రాజు పంపినటువంటి భద్రాచల సీతారాముల తలంబ్రాలు, కండువా శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ మర్యాద పూర్వకంగా కలిసి వారికీ అందజేసిన శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిదరు మాట్లాడుతూ... భద్రాచల సీతారాముల కళ్యాణం మరియు వస్త్రములు అందించినందుకు పూరి సురేష్ శెట్టికి అభినందనలు తెలియజేస్తూ ఎంతో అదృష్టంగా భావిస్తున్నాము అని వారు అన్నారు.



# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం






**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 12:**
జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.

ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే జరిపిన భూముల్లో కందకాలు తవ్వడం అన్యాయం

- పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు వెంటనే ఆపాలి
- స్పందించాలంటూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,14:**
గడ్డొరిగట్టు గ్రామ గిరిజనుల పోడు భూములను ఫారెస్ట్ అధికారులే సర్వే చేసి భూములు కొలిచి సరిహద్దులు పెట్టి ఇప్పుడు జెసిబిలతో గోతులు తీయాలని చూస్తున్నారని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి పత్రం అందజేశారు. 2006 కంటే ముందు గడ్డొరిగట్టు గ్రామ ఆదివాసి ప్రజలు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములు కొట్టుకొని సాగులో ఉన్నారనీ వీరిపై ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు పెడుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోడు రైతులు వినతి పత్రం ఇచ్చారు. పోడు రైతుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకి రావాలని మీతో పాటు నేను ఐటీడీఏ కార్యాలయానికి వచ్చి పిఓ తో మాట్లాడి పోడు భూముల సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలిసతీష్ మాట్లాడుతూ గడ్డొరిగట్టు గ్రామ ఆదివాసీ రైతులకు పొడు భూములను ఫారెస్ట్ అధికారులు సర్వే చేసి కొలిచి సరిహద్దులు పెట్టారని, పట్టాలకు వీళ్ళు అర్హులేనని ఐటీడీఏ పిఓ వీరికి పట్టాలు ఇవ్వండి అని ఆర్డీవోకి సిఫార్సు. కానీ అవి ఆదివాసీలకు ఇవ్వకుండా ఆర్డీవో ఆఫీసులో సర్వే మురగ పెట్టారనీ అధికారులు తప్పిద్ధాల కారణంగా అమాయక ఆదివాసీ ప్రజలు బలి అవుతున్నారనీ ఆరోపించారు. గత 20 రోజుల క్రితం పారెస్ట్ అధికారులు నలుగురు వాచర్లతో రాత్రిపూట టేకు చెట్లు నరికించి ఆ కేసు అమాయక ఆదివాసీల మీద మోపాలని చూసినప్పుడు సాక్ష్యాధారాలతో దుమ్ముగూడెం పోలిస్టేషన్ లో నిరూపిస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదనీ, మొన్న ఫారెస్ట్ అధికారులు జేసీబీతో గోతులు తీపిస్తుంటే ఆదివాసీలు అడ్డుకున్నందుకు వారిపైన ఫారెస్ట్ అధికారులు కర్రలతో దాడి చేస్తుంటే పోలీసులు అక్కడే ఉండి కూడా చోద్యం చూశారు తప్ప వారిని ఆపలేదు. దీన్ని బట్టి చూస్తే పారెస్ట్ అధికారులు పోలీస్ లు ఒకటయ్యి ఈ కుట్రలు చేస్తున్నారనీ అనుమానం వ్యక్తం చేశారు.

### ప్రశ్నిస్తున్నాడని బేస్ క్యాంపు వాచర్ ని బయటకు గెంటేశారు

వ్యక్తిగత విషయంలో గడ్డొరిగట్టు గ్రామస్థుడైన మట్ట నరసింహారావు ఫారెస్ట్ వాచర్ గా కొంతకాలం పనిచేసి అందులో జరుగుతున్న అక్రమాలను అవినీతినీ ప్రశ్నిస్తే అతనిపై అధికారులు దాడులు చేయడం వలన ఆ ఉద్యోగం వదిలేశాడు. ప్రొటెక్షన్ వాచర్ గా మూడు సంవత్సరాలు, బేస్ క్యాంపు వాచర్ గా మూడు సంవత్సరాలు పని చేసిన అనుభవం ఉన్న మాట నరసింహారావు, దుమ్ముగూడెం మండలంలో అర్హులైన పోడు రైతులకు సర్వేలు చేసిన తదుపరి



ఆర్ఓఎఫ్ఆర్ నంబర్లు కేటాయించినా పట్టాలు రాని ఎంతో మంది రైతులకు వారి పట్టాలు ఎక్కడ ఉన్నాయో అవగాహన కల్పించి, ఐటిడిఎ కార్యాలయానికి దరఖాస్తులు పెట్టించాడని దీని కారణంగా దుమ్ముగూడెం ఫారెస్ట్ అధికారులు అతన్ని వ్యవసాయం చెయ్యనివ్వకుండా అతను సాగు చేసిన పత్తి పంట మొత్తం పశువులతో తొక్కించి పొట్టమీద కొట్టారనీ, ఇప్పుడు ఆ ప్రాంతంలోని వారిపైన అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిలో దొరికే గడ్డలు, గంజి జావా తాగి బ్రతికే ఆదివాసీల పొడు భూముల్లోకి జెసిబిలు తెచ్చి గోతులు తీస్తూ ఉంటే, తియ్యొద్దు మాకు అన్ని ఆధారాలు ఉన్నాయి మా కేస్ కోర్ట్ లో నడుస్తుందని, కొంతకాలం సమయం ఇవ్వండి అని మొర పెట్టుకున్నా కనికరించకుండా నలుగురు అమాయక ఆదివాసీల పైన దాడులు చేయడమే కాకుండా అది ఫారెస్ట్ అధికారుల మీద దాడులు చేశారని అని అమాయక ఆదివాసీలపైన పీడీయాక్ట్ కేసులు పెట్టించి రిమాండ్ కు పంపించారు. భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఆదివాసీలకు స్వేచ్ఛ లేకుండా పోయింది. 1/70, పిసా చట్టాలు ఉండి కూడా ఆదివాసుల పోడు భూములకు రక్షణ లేకుండా పోయిందని 2006 కంటే ముందు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములు కొట్టుకొని అనేక నిర్బంధాలను అనుభవించి శ్రమ చేసిన డబ్బులను పెట్టుబడి పెట్టి పంటలు వేసుకోని జీవనం సాగిస్తే అమానుషమైన దాడులతో ఆదివాసీలను వెళ్ళగొట్టే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఇది అప్రజాస్వామికనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మా ఓటును వినియోగించుకుంటున్నారు గాని మా తరపున పాలకులు ఎవరూ మాట్లాడే పరిస్థితి లేదనీ రేవు దాటే వరకూ ఓడ మల్లయ్య రేవు దాటినంక బోడి మల్లయ్య అనే పరిస్థితుల్లో పాలకులు వ్యవహరిస్తున్నారనీ రెక్కాడితే గాని డొక్కాడే కుటుంబాలు ఏ రోజు కూలితో ఆరోజు ఇంట్లో పూట గడుపుకునే ఆదివాసీలకు సర్వే చేసి సరిహద్దులు పెట్టిన పొడు భూములకు పట్టాలు ఇవ్వాలని లేకపోతే ఎమ్మెల్యే మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోగారావు మీడియం ముత్యాలక్క ఏడుకొండమ్మ గల్లి కమల కంచి జయ పోడు సాగుదారులందరూ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.